క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతో సమస్యలు దూరం



రామాలయ నిర్మాణానికి గ్రామ పెద్దలకు చెక్కు అందజేస్తున్న మంత్రి వేణు

కాజులూరు: దేవాలయాలు దేశ సంస్కృతికి చిహ్నాలని వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. అంద్రంగి శివారు పేదపాటి గరువులో పునర్నిరిస్తున్న కోదండ రామాలయ నిర్మాణానికి రూ 3.27 లక్షల చెక్కును శనివారం మంత్రి వేణుగోపాలకృష్ణ గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల ద్వారా మనిషి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతతను పొంది సమస్యలకు దూరంగా ఉండగలుగుతాడన్నారు. కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ తనయుడు నరేన్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరభద్రరావు, శ్రీను, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్'పై రేపు సమావేశం

మండపేట: ఏపీ వై నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంపై సోమవారం మండపేట అర్బన్, మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్టు పార్టీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక బస్టాండు వద్ద గల సూర్య కన్వెన్షన్ హాలులో జరిగే సమావేశానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశనం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని వీరబాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఉపాధి కూలీలందరికీ పని కల్పిస్తాం



ఉపాధి కూలీలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన దృశ్యం

కె.గంగవరం: గ్రామంలో ఉన్న ప్రతి ఉపాధి కూలీకి నిబంధనల ప్రకారం పని కల్పిస్తామని సర్పంచ్ కొప్పిశెట్టి రమణ, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్ అన్నారు. దంగేరు గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే పనులు గుర్తించామని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కాలువల పూడిక తీతతో పాటు కొబ్బరి చెట్లు వద్ద నీరు నిల్వ ఉండేలా చుట్టూ గట్లు ఏర్పాటు చేసేలా పనులు గుర్తించామన్నారు. ప్రతి ఉపాధి కూలీ నిబంధనల ప్రకారం పని చేసి ఉపాధి కూలీ సొమ్మును పొందాలని తెలిపారు. అనంతరం ఉపాధి కూలీలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ దారా సత్యనారాయణ, పంచాతీయ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

మండపేట: తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణికి వినతిపత్రం అందజేశారు. కోమారపు నరేంద్రకుమార్, బంగారు కొండ, విజయ్, రాజు, అప్పారావు, చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాల పంపిణీ



రైతులకు చెక్కును అందజేస్తున్న సర్పంచ్ ఆరిఫ్

రాయవరం: సోమేశ్వరంలో సర్పంచ్ ఆరిఫ్ చేతుల మీదుగా కౌలు రైతులకు శుక్రవారం రుణాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఆరిఫ్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి పథకాన్ని పారదర్శకంగా, ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. పైలట్ ప్రాజక్టుగా ఎంపిక చేసిన ఏడు గ్రూపులకు రూ.15.14 లక్షలు రుణాలను రాయవరం డీసీసీబీ బ్రాంచి ద్వారా రుణాలను అందించారు. ఈ సందర్భంగా ఎంఏవో ప్రభాకర్ పంట నమోదు పేర్లను రైతులకు చదివి వినిపించారు. పంట నమోదు జాబితాల్లో ఎటువంటి అభ్యంతరాలున్నా ఈ నెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వ్యక్తపర్చాలన్నారు. పంట నమోదు జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, మండల ఏఏబీ చైర్మన్ సాకా శ్రీను, సభ్యుడు గరగ కామరాజు పాల్గొన్నారు.

ఖరీఫ్‌పై అన్నదాత ఆశలు

- వరి కోతలు ప్రారంభం
- పనుల్లో నిమగ్నమైన రైతులు
- క్లస్టర్ పరిధిలో 1.01 లక్షల ఎకరాల్లో సాగు
- మరో 10 రోజుల్లో ముమ్మరం కానున్న కోతలు



చెల్లూరులో ట్రాక్టర్‌పై ఒడ్డుకు చేరుస్తున్న ధాన్యం ప్రారంభమైన వరి కోతలు

రాయవరం: పంట పక్వానికి వచ్చింది. అన్నదాత కష్టం చేతికందనుంది. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని సాగు చేసిన పంట దక్కనుంది. రైతులు వరి కోతలు ప్రారంభించారు. పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం రైతులకు చేదోడు వాదోడుగా ఉండడంతో పాటుగా, ప్రకృతి కూడా ఖరీఫ్ ప్రారంభం నుంచి వరిసాగుకు సహకారమందించింది. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం, కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలాల పరిధిలో 1.01లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. క్లస్టర్ పరిధిలో ముందుగా సాగు చేసిన చేలల్లో వరి పంట కోత దశకు చేరుకోవడంతో రైతులు వరి కోతలను ప్రారంభించారు. మరో పది రోజుల్లో రెండు నియోజకవర్గాల్లో వరికోతలు మరింత ఊపందుకోనున్నాయి.

క్లస్టర్ పరిధిలో 1.01లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టగా, 80 శాతం మేర రైతులు ఎంటీయూ 7029(స్వర్ణ) రకాన్ని సాగు చేశారు. మిగిలిన 20 శాతం ఎంటీయూ 1318, సంపద స్వర్ణ తదితర రకాలను సాగు చేశారు. ముందుగా ఊడ్చిన చేలతో పాటు ఆలస్యంగా వరినాట్లు వేసిన చేలు కోత దశకు చేరుకోగా, మిగిలిన చేలు మరో పది రోజుల్లో పూర్తి స్థాయిలో వరికోత దశకు చేరుకోనున్నాయి. సాధారణంగా దీపావళి అమావాస్య వెళ్లిన తర్వాత కోతలు ప్రారంభిస్తారు. ఇప్పటికే చేలు పక్వానికి రావడంతో వరి కోతలను రైతులు ప్రారంభించేశారు. సాధారణంగా ఎకరా వరిచేనును కోయడానికి సుమారుగా తొమ్మిది మంది కూలీలు అవసరమవుతారు. అయితే వాతావరణంలో మార్పులు కారణంగా రైతులు యంత్రాల సాయంతో వరి కోతలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల నుంచి వరి కోత యంత్రాలు చేరుకుంటున్నాయి.

> **ఆశించే దిగుబడి వచ్చే అవకాశం**
>
> 
>
> ముందుగా వరినాట్లు వేసిన చేలు కోత దశకు చేరుకోవడంతో రైతులు కోతలు ప్రారంభించారు. ప్రస్తుత ఖరీఫ్‌లో ప్రకృతి రైతుకు సహకరించింది. ఖరీఫ్‌లో ఆశించిన మేర దిగుబడి వచ్చే అవకాశం ఉంది. మరో పక్షం రోజులు వాతావరణం సహకరిస్తే రైతులు ఖరీఫ్ నుంచి గట్టెక్కే అవకాశముంది.
>
> – కొప్పిశెట్టి ప్రభాకర్, మండల వ్యవసాయాధికారి, రాయవరం

గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత



గొల్లపాలెం శ్మశాన వాటికను శుభ్రం చేస్తున్న నాయకులు, అధికారులు

కాజులూరు: స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలన జరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు అన్నారు. శనివారం గొల్లపాలెంలో సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు గ్రామంలో చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ వారంలో రెండు రోజులు ఒక గ్రామాన్ని ఎంచుకుని అధికారులు, నాయకులు ఆ గ్రామంలో పారిశుధ్యం పనులు నిర్వహించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామాలు తయారవుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబూరావు, ఎంపీటీసీ జొన్నకూటి పద్మజా, పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, మాత మురళి, ఆర్‌ఐ ఏగేశ్వర్రావు, పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు, వీఆర్వోలు ఈశ్వర్రావు, కాకతీయ రాజు పాల్గొన్నారు.

తెరచుకున్న ఎంపీఎస్ స్కూల్

- హాజరుకాని విద్యార్థులు, ఉపాధ్యాయులు
- డీఈఓ కమలకుమారి విచారణ



మీడియాతో మాట్లాడుతున్న డీఈఓ కమలకుమారి

మండపేట: యాజమాన్య హక్కు విషయమై వివాదంతో గత మూడు రోజులుగా మూసి ఉన్న మండపేట పబ్లిక్ స్కూల్(ఎంపీఎస్) శనివారం తెరుచుకుంది. కాగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు కాకపోవడంతో డీఈఓ కమలకుమారి మండపేట చేరుకుని విచారణ చేపట్టారు. ఎంపీఎస్ స్కూల్ నిర్వహణకు సంబంధించి ఇరువురు భాగస్వాముల మధ్య నెలకొన్న వివాదంతో దసరా సెలవులు ముగిసినా పాఠశాల ఇంకా తెరుచుకోని విషయం విదితమే. భాగస్వాముల పరస్పర ఫిర్యాదుల మేరకు ఇరువర్గాల వారిపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొనడంతో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవ తీసుకుని కలెక్టర్ హిమాన్షుశుక్లా, డీఈఓ కమలకుమారి, ఇతర అధికారులతో మాట్లాడి శనివారం నుంచి పాఠశాల తెరిపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శనివారం ఉదయం స్కూల్ ఓపెన్ చేశారు. కాగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకాలేదు. మండపేట చేరుకున్న డీఈఓ కమలకుమారి విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోవడంపై విచారించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో డీవైఈఓ, ఎంఈఓ ఎస్.రామచంద్రరావులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీఎస్ వివాదంపై విచారణ చేపట్టామన్నారు. ప్రస్తుతం స్కూల్ నిర్వహిస్తున్న వారితో శుక్రవారం మాట్లాడినప్పుడు శనివారం పాఠశాలను తెరుస్తామని వారు చెప్పారన్నారు. ఈ మేరకు ప్రశాంత వాతావరణంలో స్కూల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అయితే ఉపాధ్యాయులు రాకపోవడంపై స్కూల్ నిర్వాహకులకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ చేసి ఉందన్నారు. హెచ్ఎంతో ఫోన్‌లో మాట్లాడామని, సెలవుల నేపథ్యంలో స్కూల్‌ను శుభ్రం చేసి సోమవారం నుంచి యథావిధిగా తెరుస్తామని ఆయన చెప్పారన్నారు. ఈ మేరకు సోమవారం స్కూల్ తెరుస్తున్నట్టు పాఠశాలకు చెందిన వాట్సప్ గ్రూపులో విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ పార్వర్డ్ చేయాలని హెచ్ఎంకు సూచించినట్టు డీఈఓ తెలిపారు. భాగస్వాముల మధ్య వివాదం ఉంటే వారువారు చూసుకోవాలే తప్ప విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కలిగేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సోమవారం పాఠశాలను తెరవకుంటే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈఓ కమలకుమారి తెలిపారు.

ఎంపీఎస్ వివాదంపై సీఐ కె.శ్రీధర్‌కుమార్ స్పందిస్తూ ఇరువురు భాగస్వాముల మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో పరస్పర ఫిర్యాదులు మేరకు ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. శనివారం నుంచి పాఠశాల నిర్వహణకు ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు అధైర్య పడాల్సిన పనిలేదని, పిల్లలను స్కూల్‌కు పంపించవచ్చని సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపారు.

ఆర్టీసీ డోర్ డెలివరీపై అవగాహన

రామచంద్రపురం రూరల్: ఏపీఎస్ ఆర్టీసీ పార్శిల్, కొరియర్ సేవల డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ కొడమంచిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రయాణికులకు, స్థానికులకు డోర్ డెలివరీ సేవలపై అవగాహన కల్పించారు. 50 కేజీల బరువు వరకూ కలిగిన పార్శిళ్లు, కొరియర్‌లను 10 కిలోమీటర్ల పరిధిలో వారి ఇంటి వద్దకే అందించనున్నట్టు తెలిపారు. ఈ సేవలు రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

పేదల చెంతకే ప్రభుత్వ పథకాలు



స్థానికులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ తోట

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- ద్వారపూడిలో గడపగడపకూ మన ప్రభుత్వం

మండపేట: పేదలు అధికారులు, నాయకులు, కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన పని లేకుండా గడప చెంతకే తమ ప్రభుతం సంక్షేమ లబ్ధిని చేరవేస్తోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. అందుకోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు ఆధ్వర్యంలో శనివారం ఆయన ద్వారపూడిలో పర్యటించారు. యువనేత తోట పృథ్వీరాజ్, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ తులా శ్రీరంగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ తదితరులతో కలిసి మత్స్యకారుల ఏరియా, పల్లం వారి వీధి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్న ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. పేదల పక్షపాతిగా పని చేస్తున్న సీఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలిచి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్సీ తోట విజ్ఞప్తి చేశారు. మండల సేవాదళ్ కన్వనర్ పోతుల రాంబాబు, పార్టీ నాయకులు యరగతపు విజయ్, సంగిశెట్టి రమేష్, సత్తి సత్తిబాబు, పోతుల దుర్గాప్రసాద్, పాలినాటి సత్యనారాయణ, దండు బోయిన సూర్యనారాయణమూర్తి, నామాల వెంకన్న, పుట్టపూడి సత్తిబాబు, సత్తి రాంబాబు, నామాల శ్రీనివాసరావు, తొంటాపు సత్తిపండు, గూడూరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి వేణు

రామచంద్రపురం: వాల్మీకి మహర్షి జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి సేవలను కొనియాడారు. ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ తొగరు మూర్తి, వైస్ ఎంపీపీ శాఖా బాబి, పార్టీ నేతలు దొమ్మలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఇంజినీరింగ్ అధికారి వి.రామనారాయణ, ఎంఈవో లక్ష్మణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

కొత్తపేట: స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం సందర్శించింది. చివరగా 2014లో న్యాక్ 'బీ' గ్రేడు గుర్తింపు పొందిన ఈ కళాశాల 9 ఏళ్ల అనంతరం ఈ ఏడాది న్యాక్ గ్రేడ్ గుర్తింపుకు సంబంధించి గడచిన 5 విద్యా సంవత్సరాల రిపోర్టును జూన్‌లో సబ్మిట్ చేయగా ఆగస్టులో అనుమతించింది. ఆ మేరకు శుక్రవారం, శనివారం న్యాక్ బృందం చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ముత్తుకలింగన్‌కృష్ణన్, సభ్యులు ప్రొఫెసర్ వైహెచ్ నాయక్ వాడి, గిల్బన్ జాన్ కళాశాల పరిసరాలను, మౌలిక వసతులను, బోధన అభ్యసనను, పాలనాపరమైన అంశాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజు, అధ్యాపకులతో సమీక్షించారు. విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు.

మంత్రిని కలిసిన ఆర్డీవో సుధాసాగర్

రామచంద్రపురం: స్థానిక ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సుధాసాగర్ రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై మంత్రి వేణు, ఆర్డీవో చర్చించారు. డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



మహేష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: పట్టణంలోని సత్యశ్రీ రోడ్డులో లారీ ఢీకొట్టి తొమ్మిదో తరగతి విద్యార్థి కోనె మహేష్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించారు. సంఘం కాలనీలోని బాలుని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. గొల్లపుంత కాలనీకి చెందిన శ్యామ్‌రాజ్ విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆలీఖాన్ బాబా, కౌన్సిలర్ నీలం దుర్గ, శెట్టి నాగేశ్వరరావు, యాదగని చంటి తదితరులు ఉన్నారు.

ఆలయాల మూసివేత



ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని మూసివేస్తున్న ఆలయ సిబ్బంది

రామచంద్రపురం రూరల్: ప్రసిద్ధి చెందిన ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయం చంద్ర గ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 4 గంటలకు ఆలయ సిబ్బంది మూసివేశారు. సంప్రోక్షణ అనంతరం ఆదివారం ఉదయం 7 గంటలకు ఆలయం తిరిగి తెరవనున్నట్టు ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు తెలిపారు.

కె.గంగవరం: కోటిపల్లిలోని సోమేశ్వరస్వామి ఆలయం తలుపులు మూసివేశారు. చంద్రగ్రహణం పూర్తయిన తరువాత ఆదివారం ఉదయం 6 గంటలకు ఆలయ తలుపు తీస్తారని సంప్రోక్షణ అనంతరం 8 గంటల నుంచి పునర్‌దర్శనం ఉంటుందని, భక్తులు గమనించాలని ఆలయ ఈఓ శ్రీదేవి తెలిపారు.


ఘనంగా జెండా ఉర్సు మహోత్సవం



మండపేటలో జెండాను ఊరేగిస్తున్నర్న ముస్లింలు

మండపేట: పట్టణంలోని గాంధీనగర్‌లో హాజరత్ మహబూబ్ సుభాని జెండా 25వ ఉర్సు గంధోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు గంధాన్ని మునగాంధీనగర్, మెయిన్‌రోడ్డు, కేపీ రోడ్డు, రావులపేటలలో ఊరేగించారు. అనంతరం మహబూబ్ సుభాని జెండా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండపేట జామియా మసీద్ ఇమామ్ ముహమ్మద్ గులాం ముర్షిద్ రజ్వి మాట్లాడుతూ సమాజంలో శాంతి నెలకొల్పేందుకు సూఫీ ప్రబోధకులు మహబూబ్ సుభాని చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రవచనంతో ప్రపంచంలో చాలా దేశాల్లో ఇస్లాం మతం విస్తరించిందన్నారు. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం



బుక్స్, టాయిలెట్ క్లీనింగ్ లిక్విడ్స్ అందజేస్తున్న ఎంపీపీ వెంకటరమణ

రాయవరం: ప్రభుత్వం విద్యకు, విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఎంఈవోలు పి.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలకు లైబ్రరీ బుక్స్, టాయిలెట్ క్లీనింగ్ లిక్విడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లైబ్రరీ బుక్స్, టాయిలెట్ క్లీనింగ్ లిక్విడ్స్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మండపేట: జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టించి పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కోరారు. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశం శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మండల, జిల్లా కమిటీల నియామకం, భవిష్యత్ కార్యాచరణ, నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, సంగిత సత్యనారాయణ, మాచవరపు శివన్నారాయణ, శ్రీనివాసరావు, రసిదుల్లా ఖాన్, అప్పన్న, జాకబ్ రాజు తదతరులు పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలతో పేదలకు మేలు



యనమదలలో అందుతున్న సేవలపై వృద్ధులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి వేణు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి



నేలటూరు శిబిరంలో గర్భిణులకు పసుపు, కుంకుమను అందజేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

కె.గంగవరం: ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల పేదలకు మేలు జరుగుతుందని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. కుదుపూరు సచివాయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యనికి పెద్దపీట వేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం ఇంటి వద్దకే అందించేందుకు ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో వెల్నెస్ సెంటర్ల నిర్మాణం చేపట్టి పూర్తి స్థాయి వైద్యులను నియమించడంతో పాటు మందులను అందుబాటులో ఉంచారన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 350 మందికి వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందించారు. సర్పంచ్ పిల్లి రాంబాబు, గ్రామ కన్వీనరస్ కట్టా సత్తిబాబు, సొసైటీ అధ్యక్షుడు మేడిశెట్టి సుబ్రహ్మణ్యం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యనమదలలో

రామచంద్రపురం రూరల్: యనమదలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రారంభించారు. శిబిరంలో 314 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంపన వీరవెంకటరమణ, ఉప సర్పంచ్ కొప్పుల శివకుమార్, ఎంపీటీసీ నురుకుర్తి శ్రీరామకృష్ణ, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, నాయకులు కుక్కల గోవిందు, అంబటి కృష్ణ, ఎంపీడీఓ ఎస్. కీర్తి స్పందన, తహసీల్దార్ మైలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: నేలటూరులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి 611 మందికి పరీక్షలు చేశారు. అచ్యుతాపురం పీహెచ్‌సీ వైద్యులు గవర శ్రీదుర్గ, కరుణేంద్రకుమారి, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, సర్పంచ్ కుక్కల వీరన్న, ఎంపీటీసీ రుద్రాక్షుల వీరగారీ కుమారి, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి శిబిరంలో సేవలను పర్యవేక్షించారు. 611మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు, సొసైటీ చైర్మన్ చల్లా చిన బాబు, కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజులూరు: రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు అన్నారు. శనివారం మండలంలోని జగన్నాథగిరి గ్రామ సచివాయం ఆవరణలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కోతాని అచ్చుతాంబ అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో 536 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు, మండల సర్పంచ్‌ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు కొతాని గణేశ్వర్రావు, పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, మాత మురళి, నరాళ రాజారావు తదితరులు పాల్గొన్నారు.